తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
6 జూలై 2026
పేజీలు - 8

# లక్ష క్యూసెక్కుల నీరు వృథా



- ఇప్పటికైనా నీటిని విడుదల చేసి రిజర్వాయర్లకు తరలించాలి
- బీఆర్ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శనకు వెళ్తున్న కేటీఆర్ కాన్వాయ్‌ని అడ్డుకున్న పోలీసులు
- కేటీఆర్ కాన్వాయిని ఆపొద్దంటూ బీఆర్ఎస్ ముఖ్య నేతలు పోలీసులతో వాగ్వాదం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహదేవపూర్ (జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నెపల్లి పంపు హౌజ్ ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని బిఆర్ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలోకి కలుస్తున్నప్పటికీ రైతుల అవసరాలకు వినియోగించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మేడిగడ్డ బరాజ్‌తో సంబంధం లేకుండానే కన్నెపల్లి పంపు హౌజ్ మోటార్ల ద్వారా నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా ఉద్దేశపూర్వకంగానే ఆ పని చేయడం లేదని మండిపడ్డారు. రైతులకు వాస్తవ పరిస్థితిని చూపించేందుకే తాము కన్నెపల్లిని సందర్శించామని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా పర్యటనను పూర్తి చేశామని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో కన్నెపల్లికి బయల్దేరిన కేటీఆర్‌ను పెంబర్తి, జనగామ, ఘన్‌పూర్, పరకాల, భూపాలపల్లి, కాటారం, మహదేవ్‌పూర్‌లలో పోలీసులు అడ్డుకున్నారు.

వార్త మెయిన్ 1లో





## మీలాగా మేం ఇంజనీర్లం కాదు

- ప్రాజెక్టులను కాపాడుకునే బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది
- అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తాం
- అన్ని పరీక్షలు జరుగుతున్నాయి
- బదనాం చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): కాలేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణాలపై ఇంజనీర్లుగా అవతారం ఎత్తి, అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శనకు రావడం ఆశ్చర్యకరంగా ఉందని, మీలాగా మేము ఇంజనీర్లం కాదు అని, అధికారుల సూచనలు, సలహాలు పాటించి ముందుకు సాగుతామని, ప్రాజెక్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని ఐటి, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

వార్త మెయిన్ 1లో



## వర్షాలకు చిగురించిన ఆశలు

- మొదలైన ఖరీఫ్ పనులు
- నాట్లు వేస్తూ,మరోపక్క నార్లు పోస్తున్న రైతన్నలు
- ఖరీఫ్ పంటకు అంతా సిద్ధం అంటున్న అధికారులు

**గోవిందరావుపేట జులై 5 (జనంసాక్షి) :** ఖరీఫ్ అయిన,రబీ అయినా పంట పండించే సమయం వచ్చిందంటే రైతన్నల ఇంట పండగ వాతావరణం నెలకొని,వ్యవసాయం కోసం సిద్ధం కావడమే రైతన్న యొక్క జీవనశైలి. గోవిందరావుపేట మండలంలో గత మూడు రోజుల నుంచి అడపా,దడప కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ భూములలో నీళ్లు నిండు కుండ లాగా ఉండడం చూసి రైతన్నలు వ్యవసాయానికి సంసిద్ధమవుతున్నారు.రైతన్నలు ఖరీఫ్ పంటకు నార్లు పోయడానికి అందరూ సిద్ధమై వ్యవసాయ భూముల కాడికి పోతుంటే గ్రామాలలో వాతావరణం వ్యవసాయానికి అనుకూలించిందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.ఇప్పటికే ముందస్తుగా పోసినా నార్లు నాట్లు వేయడానికి సిద్ధమవ్వగా, దుంపలగూడెం గ్రామం చుట్టు పక్కల రైతులు వ్యవసాయ కూలీలతో ముందస్తుగానే నాట్లు వేయిస్తున్నారు. గోవిందపేట మండలంలో వ్యవసాయానికి నీటి ఆధారం గల లక్నవరం సరస్సు,గుండ్ల వాగు ప్రాజెక్టు నిండితే మిగతా 7లో..

## ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**మంగపేట, జూలై05 (జనంసాక్షి)** మంగపేట మండలంలోని కొత్తూరు మోట్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వట్టం సురేష్ తల్లి, వట్టం పార్వతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం జరిగిన ఆమె దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాసిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు సూచనల మేరకు రూ. 5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామెర సారయ్య, కారుపోతుల నర్సయ్య, ఎర్ర బాలనర్సయ్య, మార్పుల దయాకర్‌రెడ్డి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బుర్గుల సతీష్, బంగారి నర్సయ్య, పోడెం పాపయ్య, బంగారి సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.


## స్మశాన వాటికలో శివుడు, సత్య హరిశ్చంద్రుని విగ్రహ ప్రతిష్టాపనకు కృషి చేస్తా

- రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ యోగానంద్
- కొల్లూరి రిషినంద్ 33వ జయంతి



**వరంగల్ ఈస్ట్, జూలై 05 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని రంగసాయిపేటకు చెందిన భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక విభాగం కన్వీనర్, బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్ కుమారుడు కొల్లూరి రిషినంద్ 33వ జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది పిల్లలకు నోట్ బుక్స్‌తో పాటు కంపాస్ బాక్స్, ఇతర స్టేషనరీ, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పేద మహిళకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ రంగసాయిపేట లోని మద్దెలకుంట స్మశాన వాటికలో శివుడు, సత్య హరిశ్చంద్రుని విగ్రహాలను రిషి నందు మెమోరియల్ ట్రస్టు ద్వారా స్థాపించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా స్మశాన వాటిక అభివృద్ధికి తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, రచన శ్రీ, స్వరూప, రామ్ చరణ్, సాయి తరుణ్, మాచర్ల చిన్నారావు, మాచర్ల దీన్ దయాల్, మేకల లింగమూర్తి, ఆమంచ సంతోష్, కొడిపాక సందీప్, కొల్లూరి శ్రీనివాస్, పిట్ట సత్యనారాయణ, కుమార్, కళ్యాణ్, మంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీలో పైప్ లైన్ లీకేజీ



**వరంగల్ ఈస్ట్, జూలై 05 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగసాయిపేట ఆదర్శ కాలనీ ప్రధాన రహదారిలో వాటర్ పైప్లైన్ లీకేజీ తో నీరు వృధాగా పోతుంది. అంతేకాకుండా కలుషితం అవుతుంది. గతంలో ఇదే పైప్లైన్ వ్యవస్థను పునరుద్ధరించి మరమ్మతులు చేసినటువంటి పరిస్థితి ఉంది. అయితే పైప్ లైన్ పై సిసి రోడ్డు వేయకపోవడం వల్ల భారీ వాహనాలు దానిమీద నుంచి వెళుతుండడంతో ఈ సమస్య పునరావృతం అవుతుంది. ఈ విషయమై కాలనీవాసులు సంబంధిత మున్సిపల్ అధికారులకు సిబ్బందికి తెలిపిన కూడా పట్టించుకోకపోవడంతో గృహవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు తగిన విధంగా చర్యలు తీసుకుని లీకేజీలను ఆపాలని కోరుతున్నారు.

## జాతీయ రహదారిపై అక్రమ పార్కింగ్‌కు పాల్పడిన ముగ్గురిపై కేసు

- హైవేపై వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఇచ్చోడా సీఐ సీహెచ్ రమేష్




**గుడిహత్నూర్ ,జూలై 5 (జనం సాక్షి)** గుడిహత్నూర్ మండలంలోని సీతా గొంది గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాలు నిలిపిన వాహనదారులపై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడా సీఐ సీహెచ్ రమేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జూలై 4వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో హైవే పెట్రోలింగ్ సిబ్బంది జాతీయ రహదారిపై విధులు నిర్వహిస్తుండగా, గుడిహత్నూర్ మండలం సీతగొంది గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తూ, రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే విధంగా వ్యవహరిస్తున్న ముగ్గురిపై సుమోటో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అరెస్టు చేసిన వారిలో విజయ్ పాటిల్ ,సర్వే సుమిత్ , సర్వే విలాస్ వ్యాపార అవసరాల పేరుతో జాతీయ రహదారిపై వాహనాలను నిలిపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కల్పించడం, ప్రమాదాలకు దారి తీసేలా వ్యవహరించడం చట్టరీత్యా నేరమని సీఐ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రహదారులపై అక్రమ పార్కింగ్ చేసే వారిపై ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్. శ్రీకాంత్, హైవే పెట్రోలింగ్ సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన రామప్ప దేవాలయం....



**వెంకటాపూర్ (రామప్ప ),జూలై 05(జనం సాక్షి ):-** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయంలో భక్తులు, పర్యటకుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావడంతో ములుగు జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని నలుమూలల నుంచి వివిధ జిల్లాలకు చెందిన భక్తులు, పర్యటకులు,విద్యార్థులు అధిక సంఖ్యలో రామప్పకు తరలివచ్చారు. దీంతో రామప్ప పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. రామప్ప సందర్శించిన భక్తులు, పర్యటకులు, విద్యార్థులు తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మరి కొంతమంది భక్తులు అర్చనలతోపాటు అభిషేకాలను సైతం స్వామివారి సన్నిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ స్వామివారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.రామప్ప లో భక్తుల, పర్యాటకుల, విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉండడంతో వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో టూరిజం పోలీసులు ఆలయ పరిసరాల్లో బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రమాదకరంగా కంకర రాయి తరలింపు

**క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**



**శాయంపేట, జూలై 5( జనం సాక్షి)** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మందారిపేట ప్రధాన రహదారిపై ఉన్న ఓ క్రషర్ నుంచి టిప్పర్ లారీల్లో కంకర రాయిని అత్యంత ప్రమాదకరంగా తరలిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనం వెనుక భాగంలో ఎలాంటి డోర్ లేదా రక్షణ ఏర్పాటు లేకుండానే కంకర రాయిని లోడ్ చేసి రహదారిపై తీసుకెళ్తుండడంతో ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు ప్రాణభయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణ సమయంలో రాళ్లు కిందపడితే తీవ్రమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు.ఇలాంటి నిర్లక్ష్యంతో ప్రమాదం సంభవిస్తే దానికి బాధ్యులు ఎవరు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు, పోలీసులు స్పందించి క్రషర్ యజమానులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు రవాణా నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా జరుగుతున్న ఈ తరలింపుపై రవాణా శాఖ, పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య తోట్ల పోచమ్మ--మహాలక్ష్మి బోనాలు

**వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు**





**భైంసా, జూలై 5: (జనంసాక్షి).** భైంసా పట్టణంలోని కిసాన్ గల్లిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తోట్ల పోచమ్మ--మహాలక్ష్మి అమ్మవారి బోనాల పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణతో వేడుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కిసాన్ గల్లి అధ్యక్షుడు దీపోల్ల సాయినాథ్, ఉపాధ్యక్షుడు కారగిరి గంగభూషణ్, ప్రధాన కార్యదర్శి అల్లకొండ సతీష్, కాసరి రామకృష్ణతో పాటు సంఘ సభ్యులు, రైతు సోదరులు, భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా పాల్వాయి పుట్టినరోజు వేడుకలు



**చింతలమానపల్లి జూలై 5( జనం సాక్షి )** ఆదివారం రోజున మండల కేంద్రంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్న బిజెపి నాయకులు బిజెపి మండల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబుకు మండల నాయకులు ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మీరు ఇలాంటి పుట్టినరోజులు మరిఎన్నో జరుపుకోవాలని కోరుతూ ఎల్లప్పుడు ప్రజాసేవలో ముందుండి ప్రజలకు సేవ చేయాలని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి సర్పంచులు ఉప సర్పంచ్లు మాజీ ఎంపిటిసి జడ్పిటిసిలు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అంతా బురదమయం పట్టించుకోని అధికారులు

**వాజేడు జూలై 5 ( జనం సాక్షి)** ఇళ్ల చుట్టూ బురద పేరుకు పోయి ఈగలు,దోమలతో వుండలేకపోతున్నామని, వెంటనే మా సమస్యలు పరిష్కరించాలని, ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనపురం గ్రామ ప్రజలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మా వీధిలో సీసీ రోడ్డు,డ్రైనేజీ లేకపోవడం తో ప్రతియేటా వర్షాకాలంలో వర్షపు నీటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,ఇళ్ల చుట్టూ రోడ్డుపై నీరు నిలిచి బురదమయం అవుతుందని,అందువలన మా ఇళ్లల్లో ఈగలు,దోమలు చేరి రోగాల బారిన పడుతున్నామని,ఇంటి అవసరాల కోసం బయటకు వెళ్లాలంటే రోడ్డు పై బురదలో నడవలేక ఇబ్బందులు పడుతున్నామని,పంచాయతీ అధికారులు మా వీధి సమస్యలు పట్టించుకోవడం లేదని,అధికారులు స్పందించి వెంటనే మా వీధి సీసీ రోడ్డు,డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల నాయకులు దామోదర్,పూనెం కృష్ణ బాబు,కుర్సం నాగలక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ధన్వాడ రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి హామీ

### దేవాలయానికి స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు ఖర్చు మొత్తం భరిస్తానని ప్రకటన



**కాటారం జూలై 5 (జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాట్రం మండల పరిధిలోని ధన్వాడ గ్రామంలో ఒక దేవాలయమే కాదు.. ప్రతి ఇంటికి ఏ ఆపద వచ్చినా వెన్నంటే ఉంటా.. నా జీవితం ప్రజా సేవకే" శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ప్రతిష్ఠోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ధన్వాడ రేణుక ఎల్లమ్మ దేవాలయం చుట్టూ అవసరమైన స్టీల్ గ్రిల్స్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అయినా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఒక దేవాలయానికే కాదు.. ప్రతి ఇంటికి ఏ ఆపద వచ్చినా వెన్నంటే ఉంటాను. నా జీవితం ప్రజా సేవకే అంకితం. ప్రజల సేవ చేయడమే నా ధ్యేయం" అని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం గౌడ సంఘం నాయకులు, కులస్తులు చల్ల నారాయణ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆప్యాయతతో అమ్మవారి అనుగ్రహం





### టాక్లి గ్రామంలో ముగ్గురమ్మల ప్రాణప్రతిష్ట, భక్తి సంబురం

**బాసర, జూలై 05 (జనం సాక్షి)** భక్తి, సాంప్రదాయం, ఆత్మీయత ఒక్కటైన క్షణాలకు వేదికైంది టాక్లి గ్రామం. గ్రామంలో కొత్తగా నిర్మించిన మందిరంలో రాజరాజేశ్వరి మహాలక్ష్మి మాత, రాజరాజేశ్వరి శీతలమ్మ - పోచమ్మ, చిన్నక్క మాత విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా, ఘనంగా జరిగింది.మహారాష్ట్ర నాక్టాన్ షరస్థల బ్రహ్మ శివయోగి నిర్వినారామమఠ పీఠాధిపతి పూజ్య శ్రీ సిద్ధుజిత్ నిర్వన్ రుద్ర పశుపతి శివాచార్య మహారాజ్ స్వామి వారి చేతుల మీదుగా ఆదివారం ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు హోమం, వైదిక విధులతో ప్రాణప్రతిష్ట జరిగింది. మంత్రోచ్ఛారణలు, వేదఘోషతో గ్రామమంతా పవిత్ర వాతావరణం నెలకొంది.

### ఆడబిడ్డల సంబురం

ఈ కార్యక్రమం కోసం గ్రామానికి చెందిన సుమారు 500 మంది ఆడబిడ్డలు తమ సొంత ఊరికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భారీ విరాళాలు అందించి భక్తిని చాటుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత పుట్టింటి వద్ద కలుసుకున్న ఆత్మీయ క్షణాలు అందరి కళ్లను తడిపాయి. ప్రాణప్రతిష్టకు ముందురోజు గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు విగ్రహాలతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపుకు ఆడబిడ్డలు హారతులతో స్వాగతం పలికారు. దీంతో గ్రామమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.ప్రాణప్రతిష్ట అనంతరం శివాలయ ప్రాంగణంలో అన్నదాన మహోత్సవం నిర్వహించారు. వందలాది భక్తులు ప్రసాదం స్వీకరించారు. ఏర్పాటు చేసిన ఆశీర్వచన సభలో స్వామీజీ మాట్లాడుతూ, అమ్మవారి అనుగ్రహంతో గ్రామస్తులందరికీ సుఖసంతోషాలు, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, ఆడబిడ్డలకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. మండల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అరెస్టులు, బెదిరింపులకు భయపడం

- ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజల పక్షాన నిలబడతాం
- బిఆర్ఎస్ నాయకులు డా. రాజారమేష్..

**రామకృష్ణాపూర్,జులై 05(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్ట్ కన్నెపల్లి పంప్ హౌస్ ను సందర్శించడానికి వెళ్దామంటే అరెస్టులు చేస్తారా అంటూ మండిపడ్డారు చెన్నూరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శనలో భాగంగా రామకృష్ణాపూర్ పట్టణ పోలీసులు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంపై నాయకులు భగ్గుమన్నారు. రాష్ట్ర ప్రజలకు పంటలు అందించే రైతులకు న్యాయం చేయాలని పంప్ హౌస్ ప్రారంభించాలంటూ సందర్శనకు వెళ్తున్న కేటీఆర్‌ని అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య అని వాఖ్యానించారు. బిఆర్ఎస్ నాయకులకు అరెస్టులు, బెదిరింపులు కొత్త కాదంటూ ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజల పక్షాన ఉంటూ ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతాంగానికి అండగా నిలువలిసిన ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా ప్రభుత్వ తీరును మార్చుకోకపోతే



ప్రధాన ప్రతిపక్ష పార్టీగా రైతాంగం, ప్రజల పక్షాణ ఉంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్, నాయకులు వంశీకృష్ణ, రేవెల్లి ఓదెలు, కలీం, రామిడి లక్ష్మీకాంత్, కరుణాకర్, శివ, మణికుమార్, అవినాష్ ఉన్నారు.

## పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదు సమాజ సేవకు కొత్త అధ్యాయం



**హనుమకొండ, జులై 6 ,(జనం సాక్షి):** హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిల్పూర్ లో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ)గా సేవలందించి పదవీ విరమణ పొందిన జుబేదా హుస్సేన్ సన్మానశీ ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగావరంగల్ఎంపీడాక్టర్ కడియంకావ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తునిర్మాణంలోఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో విద్యా సేవలందించి, వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన జుబేదా హుస్సేన్ సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదని, సమాజానికి తమ అనుభవాన్ని పంచుకుంటూ మరింత సేవ చేసే కొత్త అధ్యాయానికి నాంది అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రతి ఒక్కరూ పే బ్యాక్ టు సొసైటీ అనే భావనను అలవర్చుకొని, సమాజానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. జుబేదా హుస్సేన్ వారి కుటుంబ సభ్యులు తమకు అత్యంత ఆత్మీయులని తెలిపారు. జుబేదా హుస్సేన్ మత సామరస్యానికి ప్రతీకగా ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ సామాజిక ఐక్యతను చాటుతున్నారని పేర్కొన్నారు. "చరిత్ర కాంగ్రెస్‌ది... భవిష్యత్తు కూడా కాంగ్రెస్‌దే. మనుషులను మనుషులుగా చూసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. అయితే బీజేపీ మాత్రం మత రాజకీయాలను ప్రోత్సహిస్తోంది అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విమర్శించారు. అనంతరం జుబేదా హుస్సేన్ ని ఘనంగా సన్మానించి, ఆమెకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మహమ్మద్ రియాజ్, మైనార్టీ ఎంప్లాయిస్ నేషనల్ ప్రెసిడెంట్ ఫరూఖ్ ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన స్విట్జర్లాండ్ దేశస్థుడు



**వెంకటాపూర్( రామప్ప ),జులై 05(జనం సాక్షి ):-** ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని ఆదివారం స్విట్జర్లాండ్ దేశానికి చెందిన పాట్రిక్ మాంగోలాండ్ సందర్శించారు. ముందుగా ఆయన రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రామప్ప శిల్ప సంపద గూర్చి టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వివరించటంతో ఆయన మంత్రముగ్ధులయ్యారు.రామప్ప దేవాలయం అద్భుత కట్టడమని, ఇక్కడి శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని ఆయన కొనియాడారు. అవకాశం దొరికితే మరోమారు రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తానని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

## మూడు దశాబ్దాల ముచ్చటైన కలయిక




**ఖానాపూర్ జూలై 05 (జనం సాక్షి)** ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1991-92 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 3 దశాబ్దాల కాలం తర్వాత ముచ్చటగా అపూర్వ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఏఎంకె ఫంక్షన్ ప్లాజాలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని అంగ రంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా చిన్ననాటి గురువులను ఆత్మీయంగా ఆహ్వానించి వారిని శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను విద్యార్థిని విద్యార్థులు జ్ఞాపకం చేసుకుంటూ ఆటపాటలు ఆడి అలరించారు. ఈ కార్యక్రమంలో 1991-92 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి బూత్‌లో సమర్థవంతంగా పనిచేయాలి: బీజేపీ



**రెబ్బెన జూలై05(జనంసాక్షి):** బీజేపీ రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో పార్టీ బలోపేతం, ఎస్ఐఆర్ కార్యక్రమం అమలుపై ముఖ్యంగా చర్చించారు. మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి బిఎల్ ఏ -2 ఏజెంట్ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రెండు చోట్ల నమోదైన ఓటర్లు, మరణించిన వారి వివరాలను గుర్తించి బూత్ లెవల్ అధికారులకు అందించి ఓటరు జాబితా ప్రక్షాళనకు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అన్నపూర్ణ సుదర్శన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకుడు రాచకొండ రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి సునార్కర్ తిరుపతి, వార్డు నాయకులు, బిఎల్ ఏ -2 ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**నెరడిగొండ జులై5(జనంసాక్షి):** మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు.ఆదివారం రోజున మండలంలోని చిన్న బుగ్గరాం గ్రామంలో నూతంగా 12లక్షలతో నిర్మించిన శ్రీ జగదాంబ దేవి ఆలయ మండపాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు.అనంతరం అక్కడ నిర్వహించిన సభలో మాట్లాడుతూ యూవత చదువు తోపాటు ఆధ్యాత్మిక వైపు కూడా శ్రద పెట్టాలని,చెడు వ్యాసనాలకి బానిస కావద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉజ్వల చంపత్ ఉప సర్పంచ్ సుజాత రూప్ చంద్ గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్పూర్ గ్రంథాలయ అధికారి సంజీవరెడ్డికి ఘన సన్మానం

- పదోన్నతిపై జగిత్యాలకు బదిలీ - యువకుల ఆత్మీయ వీడ్కోలు




**దిలావర్పూర్, జూన్ 05, (జనం సాక్షి):** దిలావర్పూర్ మండల కేంద్ర గ్రంథాలయంలో సుదీర్ఘ కాలంగా సేవలందించిన గ్రంథాలయ అధికారి కటకం సంజీవరెడ్డికి స్థానికులు ఘనంగా వీడ్కోలు పలికారు. జగిత్యాల జిల్లా సెంట్రల్ లైబ్రేరియన్‌గా పదోన్నతి పొందిన నేపథ్యంలో ఆయన జగిత్యాలకు బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, విద్యార్థులు, ప్రముఖులు పాల్గొని సంజీవరెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రంథాలయాన్ని విద్యార్థులకు చేరువ చేసేందుకు సంజీవరెడ్డి చేసిన కృషిని కొనియాడారు. "సంజీవరెడ్డి సార్ మాలో పుస్తకాల పట్ల మక్కువ పెంచారు. మా చదువులు, పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను వెంటనే తెప్పించి ఎందరో విద్యార్థులకు "పుస్తక పఠనానికి ప్రేరణ" అయ్యారని, ఆయన సేవలు మరువలేనివి" అని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత సంజీవరెడ్డి మాట్లాడుతూ దిలావర్పూర్ యువకుల ప్రేమ, ఆప్యాయతలు తన జీవితంలో చిరస్మరణీయమని అన్నారు. "మీ అందరి సహకారంతోనే ఇన్నేళ్లు సేవ చేయగలిగాను. మిగిలిన 7 నెలల పదవీకాలాన్ని ఇక్కడే పూర్తి చేసి, మీ మధ్యనే పదవీ విరమణ పొందాలనుకున్నాను. కానీ పదోన్నతి రావడంతో వెళ్లక తప్పడం లేదు, వృత్తి ధర్మంలో బదిలీలు సహజమేనన్నారు, "తనని ఒక అధికారిగా కాకుండా మీలో ఒకడిగా నా కష్ట సుఖల్లో నాకు అండగా ఉన్న మీ అందరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు" అంటూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కోడే మహిపాల్, విద్యాసాగర్, పార్థసారథి, కోడె శ్రీనివాస్, నవీన్ రెడ్డి, కోడె ఇంజన్ మహిపాల్, సాయన్న, ప్రవీణ్, వినేష్ , కొంగ్ర ముత్యం, రమేష్, పి. భూమేష్ తో పాటు పెద్ద సంఖ్యలో యువకులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పేదల ప్రభుత్వం-బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్



**నేరడిగొండ జులై5(జనంసాక్షి):** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పేర్కొన్నారు.ఆదివారం రోజున మండలంలోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బోథ్ పట్టణానికి చెందిన కదం అనిల్ అనే నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.1,75,000 విలువైన భారీ సహాయక చెక్కును బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ స్వయంగా లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు.నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఒక ఫోన్ కాల్ చేసిన ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని నియోజకవర్గ ప్రజలకు ధీమా వ్యక్తం చేశారు.సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ కార్యక్రమాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు.లబ్ధిదారుడు కదం అనిల్ కుటుంబ సభ్యులు తమకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుమారి పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్ బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి నాయకులు అనుపట్ల సంజీవ్ మురళి గౌడ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి భారీ షాక్: విఠల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

- పల్సి మాజీ సర్పంచ్ శ్రీరాముల కవితా రాజేష్ ఆధ్వర్యంలో చేరికలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం



**కుభీర్, జులై 05, (జనంసాక్షి):** కుభీర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ప్రజాదరణ లభిస్తోందని, పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతమవుతోందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కుభీర్‌లో పల్సి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీరాముల కవితా రాజేష్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం కార్యకర్తలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు, ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ వైపు వస్తున్నారని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో ఇతర పార్టీల నుంచి చేరికలు మరిన్ని ఉంటాయని పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. ప్రజా రంజక పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి తామంతా కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్, సర్పంచులు సాయినాథ్, నరసింహ, దేవేందర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాములు, మాజీ జెడ్పీటీసీ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, ముఖ్య నాయకులు విజయ్ కుమార్, సూది రాజన్న, మల్లేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం ఈదురు గాలులకు విరిగిపడ్డ చెట్లు వెంటనే స్పందించిన పోలీసులు

- బీర్సాయిపేట్-ఉడుంపూర్ మార్గంలో ట్రాఫిక్‌కు ఆటంకం తొలగింపు
- ప్రయాణికులకు ఊరటనిచ్చిన ఉట్నూర్ పోలీసు సిబ్బంది

**ఉట్నూర్ జూలై 05 (జనం సాక్షి):** ప్రజల భద్రత కోసం కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో స్వయంగా శ్రమించి రహదారిని క్లియర్ చేసిన ఉట్నూర్ పోలీసు సిబ్బంది సేవాభావానికి ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది. వారి తక్షణ స్పందన వల్ల వందలాది మంది ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కలిగింది.ఇది ప్రజలకు పోలీసులపై మరింత విశ్వాసాన్ని పెంచే చర్యగా స్థానికులుఅభిప్రాయపడ్డారు.ఆదివారం ఆదిలాబాద్ జిల్లాలో కురిసిన వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో మండలంలోని బీర్సాయిపేట్ నుంచి ఉడుంపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై పలు చెట్లు కూలిపడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు కొంతసేపు ఇబ్బందులుఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఉట్నూర్ ఎస్ ఐ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఉట్నూర్ పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని,ఎలాంటి ఆలస్యం చేయకుండా చెట్లను తొలగించే పనులను చేపట్టారు.స్థానికుల సహకారంతో చెట్ల కొమ్మలను కత్తిరించి, రహదారిని పూర్తిగా శుభ్రం చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.వర్షం, ఈదురుగాలుల మధ్య కూడా తమ విధి నిర్వహణలో భాగంగా పోలీసులు చూపిన చొరవను



ప్రయాణికులు, స్థానికులు అభినందించారు. సమయానికి స్పందించడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించడంతో పాటు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమనిపేర్కొన్నారు.వర్షాకాలంలో రహదారులపై చెట్లు కూలే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసు,సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.పోలీసు సిబ్బంది శివాజీ గజానంద్ అంజి జ్ఞానేశ్వర్ స్థానికులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అనివార్యమైనది

- పలువురు ఉపాధ్యాయుల, స్నేహితుల అభిప్రాయం
- శ్రీరాముల విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ మహోత్సవం,సన్మాన సభ



**వరంగల్ ఈస్ట్, జూలై 05 (జనం సాక్షి)** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది అనివార్యమైనదని పలువురు ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు అభిప్రాయపడ్డారు. వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ శంభునిపేట లోని వారాహి కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఉపాధ్యాయుడు శ్రీరాముల విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ మహోత్సవం సన్మానం సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , బంధువులు శ్రేయోభిలాషులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా 30 సంవత్సరాల తన ఉద్యోగ జీవితంలో ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన ఘనత విజయ్ కుమార్ కు ఉందన్నారు. ప్రధానంగా ఆంగ్ల భాష లో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. క్రమశిక్షణగా విద్యార్థులు ఉండే విధంగా విలువలతో కూడిన విద్యను బోధించిన ఘనత విజయ్ కుమార్ కే దక్కుతుందని అన్నారు. విజయ్ కుమార్ ఏ పాఠశాలలో పనిచేసిన కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన మంచి గుర్తింపు పొందినట్లు పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విజయకుమార్ సుగుణ దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. వారు తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశాభం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య అధ్యక్షతన జరిగింది ఉపాధ్యాయులు పిల్లలు మరియు బంధువుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు చంద్రశేఖరం , పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి , రాజ్ కుమార్ ,కళ్యాణి మేడం ,శ్రీ లక్ష్మీ మేడం గుండు రవి కుమార్ ,సంపత్ ,సుదర్శన్ ,నాగేశ్వరరావు , కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో కరెంటు సమస్య పరిష్కారం

**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 05 ( జనం సాక్షి ) :** మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో 17 వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా 33 కె.వి లైన్ వల్ల ప్రభుత్వ హాస్పటల్ దగ్గరి స్థానికులు ఎన్నో ఇబ్బందులను ఎదురుకుంటున్న సమస్య పరిష్కారం కావడం జరిగిందని 17వ వార్డు కౌన్సిలర్ పొన్నం స్వరూప రాజయ్య తెలిపారు. గత కొంతకాలంగా గాదె ఈశ్వరయ్య ఇంటి దగ్గర కరెంటు వైర్లు చాలా క్రిందికి ఉండి వాహనాలు,స్కూల్ బస్సులు వెళ్ళి నప్పుడు చాలా ఇబ్బంది ఉండేదని,ఎన్నోసార్లు గతం లో నాయకులకు చెప్పిన కూడా ఎవరు పట్టించుకోలేదని,సమస్యను ప్రస్తుత కౌన్సిలర్ పొన్నం స్వరూప రాజయ్య కి చెప్పగానే వెంటనే స్పందించి 33 కేవి లైన్ ను తీపించివేయడం జరిగిందని, దీనితో ఎన్నో సంవత్సరాలుగా వున్నా సమస్యను వేంటేనే పరిష్కరించినదుకు స్థానికులు పొన్నం స్కరూప రాజయ్యకి కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్ ,నాయకులు పొన్నం నాగరాజు ,రంజిత్ కుమార్, నీల పరశారములు,



మామిండ్ల శ్రీను ,పండుగ అశోక్,మునిగేల రాజు, రమేష్ ,మధు, పవన్, శ్రవణ్, వేముల రాము, పిట్టల చంద్రయ్యా,ఉరడి శ్రీను,అఖిల్,కుంభశీ మధు,నితిన్,శగా శివ, చెవినబోయిన అనిల్,శగా రాజు, శంకర్,మహష్, పిట్టల హరీష్, ,పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన హైదరాబాద్ జూబ్లీహిల్స్ డిసిపి రమణరెడ్డి



**వెంకటాపూర్(రామప్ప)జూలై05(జనం సాక్షి):-** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని ఆదివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ డిసిపి రమణరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు బద్రు, దశరథ్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి ఎద్దు మృతి..



**చిట్యాల, జులై 05( జనం సాక్షి):** మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన కొడారి స్వామి తన జోడెడ్లను దుక్కి దున్నుకునేందుకు తోటి రైతుకు ఇచ్చాడు. పనిలో ఉండగా నాగలితో ఉన్న జోడెడ్లు ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఒక ఎద్దు మృతి చెందగా, మరో ఎద్దు గాయాలతో బయటపడింది. కుటుంబ సభ్యుడిలా చూసుకునే ఎద్దు మృతి చెందడంతో రైతు కొడారి స్వామి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## జూలై 7న మండలంలోని అన్ని గిరిజన తండాలో సీత్ల పండుగను ఘనంగా నిర్వహించాలి

**లంబాడి ఐక్యవేదిక మండల యువజన విభాగం సెక్రెటరీ సురేందర్ నాయక్ పిలుపు**

**నెక్కొండ జూలై 5 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని గిరిజనుల ఆరాధ్య దైవమైన సీత్ల మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ.. ఈ నెల 07-07-2026 మంగళవారం రోజున నెక్కొండ మండలంలోని అన్ని గిరిజన తండాల్లో సీత్ల పండుగను ఒకేసారి, ఐక్యంగా, అత్యంత ఘనంగా నిర్వహించాలని సురేందర్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా లంబాడి ఐక్యవేదిక మండల యువజన విభాగం సెక్రటరీ గుగులోత్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ సీత్ల పండుగ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది గిరిజనుల సంస్కృతి, సంప్రదాయం, ఐక్యత మరియు ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. మన పూర్వీకులు మనకందించిన ఈ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ,



భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. నెక్కొండ మండలంలోని గిరిజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు మరియు ప్రతి గిరిజన కుటుంబం ఈ పండుగలో భాగస్వాములు కావాలని కోరారు. తమ తమ తండాల్లో భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో సీత్ల పండుగను విజయవంతం చేయాలని సురేందర్ నాయక్ మనవి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా జూలుకుంట్ల శిరీష్ రెడ్డి



**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 05 ( జనం సాక్షి ) :** స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా జూలుకుంట్ల శిరీష్ రెడ్డి రెండవసారి ఎన్నికయ్యా రని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షుడు శిరీష్ రెడ్డి మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా పని చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధనవంతికి, సహకరించిన మండల జిల్లానాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సూర్యపేట తండాలో ఫిట్స్‌తో ఒకరి మృతి



**చెన్నారావుపేట, జూలై 5 ( జనం సాక్షి ):** ఫిట్స్ ( మూర్ఛ వ్యాధి) తో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని సూర్యపేట తండ గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఇదే సూర్యపేట తండాకు చెందిన ధారావత్ బద్రు(52)కు ఇంటి వద్ద అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చింది. స్థానికులు గమనించి 108 కు సమాచారం అందించారు. 108 సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటి ప్రవీణ్ లు సూర్యపేట తండాకు చేరుకొని చికిత్స కోసం అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నించగా అప్పటికే మృతి చెందినట్లు వారు తెలిపారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ( ఎస్ఐఆర్ ) ప్రక్రియను వేగవంతం



**తాండూర్, జూలై 05(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండల కేంద్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా ఆదివారం రోజున ఇంటింటి సర్వే వేగవంతం కొనసాగింది. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికీ వెళ్తూ కొత్త ఓటర్ల నమోదు, మార్పుల కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నవీన్ పటేల్, బి ఎల్ ఓ లు కో ఆర్డినేటర్స్ మేడి శంకర్,ఎండి గౌస్,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహేందర్,ఇందురీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాత ప్రయాణ ప్రాంగణానికి భూమిపూజ



**రెబ్బెన, జూలై05(జనం సాక్షి):** ప్రజల సౌకర్యార్థం ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పక్కన నిర్మించనున్న శ్రీ వాసవి మాత ప్రయాణ ప్రాంగణం నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. కొమురం భీం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షుడు గులుబం చక్రపాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్ కుమార్--పద్మావతి దంపతులు, దేవర వినోద్ స్వామి చేత శాస్త్రోక్తంగా భూమిపూజ జరిగింది. రెబ్బెన మండల ఆర్యవైశ్య మహాసభ సహకారంతో సుమారు రూ.2.50 లక్షల వ్యయంతో బస్ షెల్టర్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువే రమేష్, కోశాధికారి గోలి వెంకటేష్, కొలిపాక రమేష్, పుల్లూరు రమేష్, సిద్ధంశెట్టి లోకేష్, కోట నాగేశ్వరరావు, కొలిపాక వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ తిరుపతి, మోడెమ్ తిరుపతి గౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమానికి సహకరించిన ఇందిరానగర్ గ్రామ ప్రజలకు ఆర్యవైశ్య మహాసభ ధన్యవాదాలు తెలిపింది.

# విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన: కంది శ్రీనివాస రెడ్డి



**మావల జూలై 06(జనం సాక్షి):** ఆదిలాబాద్ పట్టణంలోని ధోబీ కాలనీలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మీ, పోచమ్మ ఆలయాలలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఆదిలాబాద్ కాంగ్రెష్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించారు. ఆలయం లో కంది శ్రీనివాస రెడ్డి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, వార్డు కౌన్సిలర్ చరణ్ గౌడ్ ఆలయకమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు. కంది శ్రీనివాస రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు



**గుడిహత్నూర్, జూలై 5,(జనం సాక్షి)** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసిన సందర్భంగా గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు , జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతు భరోసా పథకం ద్వారా రైతుల వ్యవసాయ ఖర్చులకు ఊరట లభిస్తుందని, రైతు కుటుంబాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల సర్పంచ్ శ్రీమతి ఆడే శీల , మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంకత్ రవి , మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగ్ నాథ్ , డీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీమతి ఉఖ్య అనసూయ గారు, మాజీ కోలారి సర్పంచ్ బాలాజీ పటేల్ , మాజీ మన్నూర్ సర్పంచ్ జలంధర్ , మాజీ తోషం ఉప సర్పంచ్ ఆరిఫ్ ఖాన్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాడ్ బ్రహ్మానంద్ , ససానే మాధవ్ గారు, శ్రీధర్ గారు, ముండే గణేష్ , ఆడే జైపాల్ గారు, రాథోడ్ రమేష్ , అసీఫ్ , జలీల్ , కాగ్నే రాంకిషన్ , అలాగే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు.

# పాస్ పుస్తకంతో యూరియా పంపిణీ చేయాలి

- యాప్‌ల పేరుతో రైతులకు మోసం
- బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్



**ఖానాపూర్ జూలై 05 (జనం సాక్షి)** రైతు భూమి పాసుపుస్తకం చూపిస్తే యూరియా బస్తాలు పంపిణీ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటూ రైతులను మోసం చేస్తుందని అన్నారు. యాప్ ల ద్వారా యూరియా బస్తాలు పంపిణీ చేస్తామని ప్రలోభాలు పలుకుతున్న కాంగ్రెస్ పాలకులు రైతులను నట్టేట ముంచేస్తున్నారని అన్నారు. మారుమూల గ్రామాలలో సెల్ సిగ్నల్ లేని ప్రాంతాలలో రైతులకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, సెల్ ఫోన్ లేని రైతులకు ఎలా ఓటీపీలు వస్తాయని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా బస్తాలు రాష్ట్రానికి అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించడంలో అరసత్వం వహిస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలను చేరవేయుటలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సైతం నత్తనడకన సాగుతుందని ప్రభుత్వం ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి, గుమ్ముల ఆనంద్ లతోపాటు బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఉపేందర్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి రమేష్ లతో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి




**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 05 ( జనంసాక్షి ) :** విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆదిమూలం వెంకట్ అన్నారు. స్టేషన్ ఘన పురం రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఆదివారం రోజున ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పెచ్చెట్టి చంద్ర శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి న వెంకట్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు డీఏలను రెండున్నర సంవత్సరాలుగా ఇవ్వకుం డా ఉపాధ్యాయులను ఉద్యోగులను వేధించడం జరుగుతుందని, ఈ ప్రభుత్వం ప్రదానం చేస్తున్న ఏడో గ్యారెంటీ అనుకోవాలా అంటూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరాష్ట్ర ఉద్యోగులకు ఉపాధ్యాయులకు మూడేళ్ళ సంది వేతన సవరణ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని, ఆరు విడతల కరువు భత్యం మంజూరు చేయ కుండా ఉపేక్షిస్తోందని విమర్శించారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్ తో ఈహెచ్ఎస్ అమలులోతాత్సా రం చూపుతోందని, ఇంకా పూర్తి స్థాయిలో విధి విధానాలు ఖరారు చేయలేదని విమర్శించారు. ఉమ్మడి సర్వీసు నిబంధనలు అమలు చేయడం ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులు స్కూల్ అసిస్టెంట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, డిప్యూటీ ఈఓలు, డైట్ లెక్చరర్లు,బీఎడ్ కళాశాల లెక్చరర్లు, ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్లు ఖాళీగా ఉన్నాయని వీటి భర్తీని డెప్యూటేషన్ లతో కాకుండా పదోన్నతుల తో భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఇంచార్జి కానుగంటి రంజిత్ కుమార్ మాట్లా డుతూ విద్యారంగంలో పేరుకుపోయిన సమస్య లను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ త్వరగా అందించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు తాళ్లపెల్లి హేమలత, జిల్లా కోశా ధికారి చిక్కుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు కందుల శ్రీనివాస్, మెంతుల శ్రీనివాస్, కటకం సుధీర్ రెడ్డి, తోట వెంకటేశ్వర్లు, కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ గూడెల్లి కృష్ణ, బాలకృష్ణ, గుండె కనకయ్య, సైదులు,రంజిత్, పిట్టల మహేం దర్, సంఘ పన్నెండు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల, గ్రామ కమిటీ నూతన అధ్యక్షులకు మంత్రి సీతక్క ఘన సన్మానం



**ఏటూరునాగారం, జూలై 05 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన దేవులపల్లి విజయ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన రంజిత్, అలాగే మాజీ మండల అధ్యక్షుడు చిటిమట రఘులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నూతన బాధ్యులు అంకితభావంతో పనిచేయాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి సంస్థాగతంగా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షులను అభినందించారు.



## జర్నలిస్ట్ కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయం

**పాలకుర్తి, జులై 05 (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాపోలు లక్ష్మణ్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం,నిత్యావసరాల సరుకులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ రాపోలు లక్ష్మణ్ ప్రింట్ ఢ ఎలక్ట్రానిక్ మీడియాలో సుదీర్ఘకాలం నిబద్ధతతో పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ప్రముఖ కాంట్రాక్టర్ వర్రే వెంకన్న యాదవ్ కు ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, మృతుడి సోదరుడు రాపోలు రాంబాబు మరియు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు



**తరిగొప్పుల (జనంసాక్షి) :** తరిగొప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీఎల్‌లకు, ఎస్ఐఆర్‌ను బోగస్, డబుల్ ఓట్ల తొలగింపు ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న డబుల్ ఓట్లను నకిలీ ఓట్లను గుర్తించి తొలగించడం,మరణించిన, వలస వెళ్లిన వారి వివరాల నవీకరణ,చనిపోయిన వారి పేర్లను, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు బదిలీ అయిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించడం మరియు కొత్త ఓటర్ల నమోదు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి యువతీ యువకుడిని ఓటరుగా చేర్చడం. తప్పుల సవరణ ఓటర్ల పేర్లు, వయస్సు, చిరునామా లేదా ఫోటోలలో ఉన్న తప్పులను సరిదిద్దడం బి ఎల్ ఏ ఇందుకోసం వీరు ఓటర్లకు ప్రత్యేక ఎన్యుమరేషన్ ఫారాలను అందించి, వివరాలను సరిచేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీను , జనగామ మున్సిపల్ కౌన్సిలర్, కరుణాకర్ రెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రామచంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గౌరవ సర్పంచులు, మండల నాయకులు, జిల్లా నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్లపల్లి గ్రామ దేవతలు బొడ్రాయి ప్రతిష్ఠాపన

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క**



**గోవిందరావుపేట జూన్ 5 (జనంసాక్షి) :** మండలంలోని కర్లపల్లి గ్రామంలో గ్రామ దేవతలు బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క .ముక్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సీతక్క మాట్లాడుతూ గ్రామ రక్షణకు గ్రామ దేవతల ప్రతిష్ఠాపన ప్రాధాన్యత చాలా ముఖ్యమని ఇలాంటి ముక్య కార్యక్రమమని రావడని చాలా సంతోషంగా ఉందని ఈ గ్రామ బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గ్రామస్థులు పండుగల చేసుకోవడంలో చాలా సంతోషంగా ఉంటుందని గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తరపున ఎప్పుడూ సహకరిస్తూనే ఉంటామని మంత్రి సీతక్క గ్రామస్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి ,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి,సీనియర్ నాయకులు,మండల నాయకులు యూత్ నాయకులు ప్రజా ప్రతినిధులు.చైర్మన్లు డైరెక్టర్లు.కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు చిగురించిన ఆశలు

మండలానికి నీటి కొరత కొదవలేదని రైతులు అనుకుంటున్నారు.ఈ ఏట మండలంలో ఖరీఫ్ సాగు మొత్తం 16000 ఎకరాలు కాగా లక్నవరం ఆయకట్టు కింద 10000, గుండ్ల వాగు ప్రాజెక్టు కింద 3000, బోర్లా కింద 2000, వర్షాధారిత పంట కింద 1000 ఎకరాలు పంటను రైతన్నలు పండిస్తూ ఉంటారు. మొత్తం మండలంలో రైతులు వరి 16000 ఎకరాలు సాగు ప్రారంభించగా ఇప్పటికే అక్కడక్కడ నాట్లు వేయడం ప్రారంభించారు.గత ఏడాది ఖరీఫ్ పంట తో రైతన్నలు చాలా ఆర్థికంగా దెబ్బతిన్నారని ఈ సారైనా ఖరీఫ్ పంట మంచిగా పండాలని రైతన్నలు ఆశిస్తున్నారు.రైతులు,కౌలు రైతులు ఎలాంటి అవరోధాలు జరగకుండా మంచిగా పంటలు పండాలని గ్రామ దేవతలను కోరుకుంటూ. వ్యవసాయాన్ని ప్రారంభిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షుడిగా చిర్ర నాగరాజు గౌడ్



**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 05 ( జనం సాక్షి ) :** చిల్పూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజ్ గౌడ్ ఎన్నిక య్యారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా నూతన అధ్యక్షుడు చిర్ర నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా పని చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నా రు. తనకి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధనవంతికి, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కి,సహకరించిన మండల జిల్లా నాయ కులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా అంబటి కిషన్ రాజ్



**స్టేషన్ ఘన్‌పూర్, జూలై 05 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా అంబటి కిషన్ రాజ్ ఎన్నికయ్యారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అంబటి కిషన్ రాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా పని చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తనకి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధనవంతికి, సహకరించిన మండల జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.